Regd. No. H-18. | విడిప్రతి 30 పైసలు. | శుక్రవారం 2-7-71

2-7-71 శుక్రవారమునుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో
WHEN DINOSAUARS RULED THE EARTH
ప్రచండ రాకాసి రాజ్యం
కలర్ చిత్రం.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 43 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 26

మూన్‌లైట్
ఫ్యాన్సీ సెంటర్
యమునా బిల్డింగ్స్,
ట్రంకురోడ్డు - నెల్లూరు.
అన్నిరకముల ఫ్యాన్సీ వస్తువులు సరసమైన ధరలకు లభించును.
ప్రారంభము: 9-7-1971.
ప్రొప్రయిటరు: యమ్. కె. కుమార్.

# మన విద్యాసమస్యలు : మన పరీక్షలు!

## నరసింహారావుగారి విద్యాశాఖ పాలన సంతృప్తికరంగా లేదు!

( మా హైదరాబాదు విలేఖరి )

దాదాపు ప్రతి జిల్లాకేంద్రంనుండికూడా ప్రస్తుతం జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ప్రశ్నాపత్రాలు బయటపడ్డాయని వార్తలు వచ్చాయి. ఇమ్మంలాంటి ప్రాంతంలో రూ. 5లకు ఒక పేపరు దొర్కు బాహాటంగానే అమ్మారని తెలుస్తున్నది. ఐనా అలాంటి రిపోర్టులేమీ రాలేదని ప్రభుత్వ పరీక్షల కమీషనర్; బయట పడినట్టు జరిగినా అంత పెద్ద పెట్టున జరగలేదని విద్యాశాఖా కార్యదర్శి ఎస్. ఆర్. రామమూర్తి; కట్టుదిట్టమైన విచారణ చేయిస్తున్నామని విద్యాశాఖా డైరెక్టరు ప్రకటనలు చేయడం దౌర్భాగ్యంగానే వుంది.

అసలు మంత్రి పి. వి. నరసింహారావుగారు స్వయంగా జోక్యం చేసుకొని తాకీదులు ఇచ్చేవరకు విచారణ దర్యాప్తు కూడా విద్యాశాఖ తలపెట్టలేదు. గత ఐదారు సంవత్సరాలనుండికూడా అసమర్థతకు, అవినీతికి, అలసత్వ దొంగలకు విద్యాశాఖ ప్రత్యేకమైన పేరు తెచ్చుకున్నది. ఈ శాఖోద్యోగుల పుణ్యమాలని ఈ రోజుల్లో ప్రభుత్వ పరీక్షల్లోకాని, యూనివర్శిటీ పరీక్షల్లోకాని ఫస్టు రాంకు పొందాలంటే శ్రమించి చదవవలసిన అవసరంలేదనీ, పలుకుబడి, నిండినజేబులు కల తలదండ్రులుంటే చాలుననీ అందరికీ అనుభవైక వేద్యమైపోయింది. అలాగే పరీక్షా హాల్లో కాపీకొట్టడానికి ధైర్యం వుంటేచాలు. తంతారనే తయారీకి ఇన్విజిలేటర్లు కళ్లుమూసుకోవడం అంత అరుదైన సంఘటన కాదీ రోజుల్లో. నిజానికి దేశంలో కొన్ని ప్రాంతాల్లో ఐతే ఇన్విజిలేటర్లే ప్రశ్నలకు సమాధానాలేమిటో లేక ఏ పుస్తకంలో సమాధానం ఎక్కడవుందో చూపిన సంఘటనలుకూడా లేకపోలేదు.

ఇక తెలంగాణాలో చెప్పనే అక్కరలేదు మూడేళ్ళుగా అక్కడ పరీక్షలు, ఏ స్థాయిలోనైనాసరే, ఒక పెద్దజోక్‌గా మారిపోయాయి. చివరికి ఉస్మానియా వైస్‌చాన్సలరు డాక్టరు రావాడ సత్యనారాయణగారు కూడా ఈ విషయమై తమ విసుగును ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. ఇందుకు తల వంచుకునే బదులు యూనివర్సిటీ అధ్యాపక వర్గం వుపాధ్యక్షునిపైన విరుచుకపడింది.

దీనివల్ల బాగా నష్టపడేది శ్రద్ధగా చదువుకొని పరీక్షలకు తయారైన విద్యార్థి విద్యార్థినులు. పలుకుబడి కల వారికి, ధనం కుమ్మరించగలిగినవారికీ, వీరికన్న హెచ్చు మార్కులు వస్తూవుంటాయి. ఒక్కొక్కసారి క్లాసులో ఎందుకూ పనికిరానివాడుగా వున్నవాడు ఫస్టుక్లాసులో ఉత్తీర్ణుడవుతూ వుంటాడు. ఇలాంటప్పుడు చాలామందికి ఆగ్రహం రావచ్చునుకాని ఈనాడు విశ్వవిద్యాలయాల కార్యాలయాల్లోను, ప్రభుత్వపు హెచ్. యస్. సి. బోర్డులోను ఇతర కార్యాలయాల్లోను గల అవినీతిని చూస్తే తలచుకుంటే దేన్నైనా సాధించుకోవచ్చుననీ, చెప్పవలసి వుంటుంది.

ఈసారి యస్. యస్. సి. (పదవతరగతి) పరీక్షలు రాష్ట్రమంతటాకూడా రెండు నెలలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. ఇందుకు ఎన్.జి.ఓ.ల సమ్మె కారణమని తెలిసిందే. ఐతే మూడునెలలుగా ప్రశ్నాపత్రాలు ముద్రణజరిగి నిర్ణీతమైన అధికార్లవద్ద సీలై భద్రంగావున్నాయి. ఇవి బయటపడటం అసంభవం. ఎందుకంటే ఇవన్నీ బాధ్యతగల అధికార్లవద్దనే వుండడం జరిగింది. వీరిదగ్గరే వున్నప్పుడు ప్రశ్నలు బయటపడడం ఊహించరానిది. ఐనా దర్యాప్తు చేస్తున్నామని విద్యాశాఖ డైరెక్టరు ప్రతాపరెడ్డిగారు చెబుతున్నారు. ఈ దర్యాప్తు విచారణ డిపార్టుమెంటల్‌గా గాక స్వతంత్రంగా జరిగితే ప్రజలకుకూడా విశ్వాసపాత్రంగా వుంటుంది.

విద్యామంత్రిగారేమి ఆలోచిస్తున్నారో తెలియదుకాని విద్యావంతుడుగా మేధావిగా ఆయనపట్ల అభిమానం మర్యాద కలవారికి ఆయన విద్యాశాఖాపరిపాలన తృప్తికరంగా లేదు. తీరని ఆశాభంగానికి కారణభూతమైంది. క్రితం సంవత్సరం ఎస్. ఎస్. సి. పరీక్షలు జరిపినప్పుడు హాలుటిక్కెట్లను కూడా సకాలానికి అందేట్లు ఆయన శాఖ చేయలేకపోయింది. ఈసారి ప్రశ్నాపత్రాలే బయటపడ్డాయి. ఇంటర్మీడియేటు కోర్సుకు పుస్తకాల ప్రచురణ సకాలానికి జరగలేదు. అధ్యాపకుల నియామకంకూడా సంతృప్తికరంగా జరగలేదు. పరీక్షలు జరగడానికి పూర్వం కోర్సులు పూర్తిచేయించగలిగిన కళాశాలలను వ్రేళ్ళమీదలెక్క పెట్టవచ్చును.

ఇంటర్మీడియేటులో తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టారు. కాని ప్రభుత్వం సైన్సు, అర్థశాస్త్రం మొదలైన విషయాల్లో తెలుగు అకాడమీద్వారా తర్జుమాచేయించి ప్రచురించిన పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు వుపయోగకరంగా లేవు. అధ్యాపకులకు సంతృప్తికరంగాలేవు. అకాడమీ పాఠ్య పుస్తకాల తయారీకి నియామకాలు యోగ్యతనుబట్టి గాక వేరే ప్రాతిపదికపైన జరిగి



నట్టు అందుకే కొన్ని పాఠ్యగ్రంథాలు సంతృప్తికరంగాలేనట్టు అధ్యాపకుల్లో ఒక భావముంది.

కొత్త విద్యాసంవత్సరంనుండి బి.ఏ. లో కూడా తెలుగును ప్రవేశపెట్టాలనే ప్రభుత్వ విధానాన్ని రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలు అంగీకరించాయి. అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ముప్పైలక్షల వ్యయంతో పాఠ్యగ్రంథాల ప్రచురణకుకూడా ప్రభుత్వంపూనుకున్నది. ఐతే మరో మూడు మాసాలైతేగాని ఈ గ్రంథాలు అమ్మకానికి సిద్ధంగావు. ఇంటర్మీడియేటు విద్యార్థులవలెనే బి. ఏ. లో చేరినవారుకూడా కొంతకాలం ఇబ్బంది పడక తప్పదు.

విశ్వవిద్యాలయ బోధనకూడా ప్రాంతీయ భాషలోనే జరగాలని పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించింది, కోర్టులో వ్యతిరేకమైన తీర్పును గురికావలసివచ్చింది. తమిళనాడు ప్రభుత్వంకూడా పంజాబ్ వరవడి భాషావిధానాన్ని అవలంబించింది. తీవ్రమైన

—మిగత 8 వ పేజీలో

కావలెను

HOTEL SAVERA
MADRAS.

హోటల్ సవేరా
మద్రాసు.

మద్రాసులోని పెస్ట్రాశాస్టయిల్ హోటల్‌గా ప్రఖ్యాతి బడసిన "హోటల్ సవేరా"లో రూమ్ సర్వీస్‌బాయ్స్, రెస్టారెంట్‌బాయ్స్, కిచన్ అసిస్టెంట్సు, తదితరమైన పోస్టులకు సత్ప్రవర్తనకలిగి, చురుకైన, చూపరులైన యువకులు కావలెను.

వయసు 25 సం॥ లోపుగా వుండాలి. కనీస విద్యార్హత ఎస్. ఎస్. ఎల్. సి. చదివుండాలి. అర్హతనుబట్టి జీతము నిర్ణయింపబడును.

తమప్రాంతములోని యిద్దరు ప్రముఖవ్యక్తులనుండి 'కాండక్టు సర్టిఫికేట్లు' పంపవలెను. సెలక్టుకాబడినవారికి ట్రయినింగ్‌కూడా యివ్వబడును. అన్ని వివరాలతో దరఖాస్తులు ఈ క్రింది అడ్రసుకు పంపుకొనవలెను.

పోస్టుబాక్సు నెం. 30
గూడూరు (నెల్లూరుజిల్లా.)

ఒకసారి విచ్చేయండి!

మీకు నచ్చిన ; బ్రాందీ - విస్కీ - రమ్ - జిన్ - బీర్
మరియు
మాంసాహారులకు ఆధునిక సౌకర్యములతో ఆనందమునుగూర్చు

క్వాలిటీ బార్ & కఫే

ట్రంకురోడ్డు - నెల్లూరు.

మటన్ బిరియాని - చికెన్ బిరియాని - మటన్ ఫ్రై - చికెన్ ఫ్రై. మటన్ రోస్టు - లివర్ - రొయ్య వేపుడు - ఆమ్లెట్సు - గుడ్లు - చిప్సు - ఎగ్ పరోటా - పరోటా నెస్‌కాఫీ - స్పెషల్ టీ - బోర్నవిటా - ఓవల్‌టిన్ - కోకా-కోలా - ఫాంటా - గోల్డుస్పాట్ - కిస్మత్ మొదలగునవి వున్నవి. పార్సిల్సుకూడా యివ్వబడును.

